




పల్లె బిడ్డల పట్టుదల
వసతులు లేకపోయినా ఆత్మస్థైర్యంతో ముందడుగు
పొలాలే మైదానం.. మట్టిలోనే శిక్షణ
అకాడమీ టీంలను మట్టికరిపించి
జాతీయస్థాయికి సత్తా చాటుతున్న చాప్టా.కె విద్యార్థులు



రగ్బీ క్రీడను సినిమాల్లో చూడటమే కానీ మన దగ్గర ఆడటమే అరుదు.. అందులోనూ గ్రామాల్లో అంతగా ఆదరణ లేని క్రీడ ఇది.. కానీ, ఓ మారుమూల పల్లెటూరి విద్యార్థులు పట్టుదలతో రగ్బీ క్రీడలో శిక్షణ పొంది సత్తాచాటారు. కొత్తగా ఏదైనా నేర్చుకుంటారా అని టీచర్లు అడగటమే తరువాయి శిక్షణకు సిద్ధమయ్యారు. సొంతూరిలో కోచ్ లేకపోవడంతో ప్రతీరోజు కిలోమీటర్లు ప్రయాణించి ఆటను నేర్చుకున్నారు. తమ స్కూల్‌లో గ్రౌండ్ కూడా లేకపోవడంతో పొలాన్ని ఆట స్థలంగా మార్చి, మట్టిలోనే ప్రాక్టీస్ చేశారు. తొలి ప్రయత్నంలోనే అకాడమీల్లో శిక్షణ పొందిన పెద్దపెద్ద టీములను మట్టికరిపించి పతకాలు సాధించారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఇదంతా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయగాథ..

7లో



చాప్టా.కె ఉన్నత పాఠశాలలోని చిన్న మైదానంలో రగ్బీ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థినులు

8 మండలాల్లో వందశాతం

రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు

గ్రామాల్లో పంచాయతీ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్
97 శాతం వసూళ్లతో రాష్ట్రంలో రెండోస్థానంలో జిల్లా
ఇంకా మిగిలింది తొమ్మిది రోజులే



వంద శాతం పన్ను వసూలు చేసిన ఇర్కోడు గ్రామ పంచాయతీ



చిన్నకోడూరు మండలం అనంతసాగర్‌లో పన్ను వసూలు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

సిద్దిపేట రూరల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఎనిమిది మండలాల్లో ఇప్పటికే వందశాతం పన్ను వసూళ్లయ్యాయి. అన్ని గ్రామ పంచాయతీలలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వందశాతం పన్నులు వసూలు చేసే దిశగా అధికారులు లక్ష్యానికి చేరువలో ఉన్నారు. ఇప్పటికే 97 శాతంకుపైగా వసూలై సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి మొదటి స్థానంలో నిలిపేందుకు జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో గ్రామాల్లో అధికారులు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. వెంటనే పన్ను చెల్లించి గ్రామాలభివృద్ధికి పాటుపడాలని పంచాయతీ అధికారులు పల్లెవాసులకు సూచిస్తున్నారు.

రూ.12.54 కోట్ల వసూళ్లు

సిద్దిపేట జిల్లాలోని 26 మండలాల్లో 514 గ్రామ పంచాయతీలు (అదులో 15 కొత్తవి) ఉన్నాయి. ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు పన్నుల వసూళ్లలో నిమగ్నమయ్యారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో రూ.13.15 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.12.54 కోట్లను వసూళ్లు చేశారు. జిల్లా 97 శాతంపైగా వసూళ్లు అయ్యాయి. గత ఆర్థిక సంవత్సరంలో కొన్ని గ్రామ పంచాయితీల్లో వంద శాతం పూర్తికాగా, మిగతా గ్రామాల్లో 90 శాతంకుపైగా వసూళ్లయ్యాయి. గతంలో బకాయి ఉన్న రూ.60.56 లక్షలను సైతం వసూళ్లు చేసి రికార్డు నెలకొల్పేందుకు అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పెండింగ్ ఉన్నవారి నుంచి వసూళ్లు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇంకా తొమ్మిది రోజుల గడువు మాత్రమే ఉండగా, ఆలోగా పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

8 మండలాలు ఇవే..

సిద్దిపేట జిల్లాలో 26 మండలాలు ఉండగా గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లలో అక్కన్నపేట, బెజ్జంకి, ధూళిమిట్ట, హుస్నాబాద్, కోహెడ, కొమురవెల్లి, మద్దూరు, తొగుటలో వందశాతం పూర్తి చేశారు. మిగతా మండలాల్లో కొన్ని గ్రామ పంచాయతీల్లో నివాసాలు శిథిలావస్థలలో ఉండడంతో క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్లకు కొంత మేరకు ఆటంకం ఏర్పడుతున్నది. అయినప్పటికీ లక్ష్యం పూర్తి చేసేందుకు అధికారులు ఇంటిబాట పట్టారు. రోజువారిగా గ్రామాల్లో వసూలు చేసిన పన్నులను ఎప్పటికప్పుడు పంచాయతీ ఖాతాల్లో జమ చేస్తున్నామని అధికారులు తెలిపారు.

వందశాతం పూర్తి చేస్తాం



పంచాయతీ పరిధిలో పనుల వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. అన్ని మండలాల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో వంద శాతం వసూళ్లు పూర్తి చేస్తాం. ఇప్పటికే రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ముందజలో ఉంది. గతేడాది బకాయిలు కూడా ఈసారి వసూలయ్యాయి. గ్రామాల్లో చిన్నచిన్న కారణాలతో పన్నుల వసూలు కొంత ఆలస్యమైంది. వసూళ్లలో ఎంపీవోలు, కార్యదర్శులు, కారోబార్‌ల కృషి బాగుంది. గ్రామాల్లో ప్రజలు పన్నులు చెల్లించేందుకు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారు. పన్నుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనమోదు చేస్తున్నాం.

- దేవకీదేవి, జిల్లా పంచాయతీ అధికారి, సిద్దిపేట

వేడినీరు ఒంటిపై పడి చిన్నారి మృతి

రైతన్నను ముంచిన నకిలీ విత్తనాలు

7

మీసేవల్లో అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు

● ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కమటం ఆనంద్‌కుమార్



గజ్వేల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మీసేవా కేంద్రాల్లో అధిక రుసుం వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన సేవలను అందజేయాలని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కమటం ఆనంద్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో సూచించారు.

జిల్లాలో మీ సేవా కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

జిల్లాలో 232 మీసేవా కేంద్రాలు ఉన్నాయి. వీటిలో టీఎస్‌టీఎస్ ద్వారా 182, డీఆర్‌డీఏ 39, టీజీ ఆన్‌లైన్ 10 అందుబాటులో ఉన్నాయి. సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం వెనుక ప్రభుత్వ మీసేవా కేంద్రం అందుబాటులో ఉంది.

అందుబాటులో ఎన్ని రకాల సేవలు ఉన్నాయి? యాప్ ద్వారా సేవలు ఉన్నాయా?

జిల్లాలోని మీ సేవా కేంద్రాల్లో ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 150కిపైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. మీసేవాతో పాటు ప్రజలకు టీయాప్ ఫోలియో అనే అప్లికేషన్ అందుబాటులో ఉంది. ఈ యాప్ ద్వారా నేరుగా ప్రజలు సేవలను పొందవచ్చు. ఒక మొబైల్ నంబర్ నుంచి సదరు వ్యక్తికి సంబంధించిన సమాచారం మాత్రమే యాప్‌లో పొందగలుగుతాం.

తనిఖీలు నిర్వహిస్తున్నారా? ఫిర్యాదులుంటే ఎలా చేయాలి?

మీసేవా కేంద్రాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాం. నెలలో ఒక్కసారైనా తనిఖీలు చేస్తున్నాం. ప్రజలకు అందుతున్న సేవలు, మీసేవా నియమ, నిబంధనలు, రేట్ కార్డు తదితరాలను పరిశీలిస్తూ.. అక్కడున్న ప్రజలతో మాట్లాడుతున్నాం. ఎవరైనా ఎక్కువ రుసుం వసూలు చేసినా, దురుసుగా మాట్లాడినా, ట్యాంపరింగ్‌కు పాల్పడినా వెంటనే 1100 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు. లేదా నేరుగా సిద్దిపేటలోని ఈడీఎం కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు.

జిల్లాలో ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయా?

సిద్దిపేట జిల్లాలో 18 ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఆధార్ సేవల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలి. ఎట్టి పరిస్థితిలో ప్రజలు ఎక్కువ మొత్తంలో రుసుము చెల్లించవద్దు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలకు బకాయి పడిన ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా శనివారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి బకాయిల అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది నిరుద్యోగులు జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకున్నారని, చాలా యాజమాన్యాలు భవనాలను అద్దెకు తీసుకుని కళాశాలలను కొనసాగిస్తున్నారన్నారు. ఫీజురీయంబర్స్‌మెంట్ విడుదల చేయని కారణంగా కనీసం కరెంటు బిల్లు కూడా చెల్లించని దయనీయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వం దశల వారీగా బకాయిలు చెల్లించని పక్షంలో ఈ సంవత్సరమే గ్రామీణప్రాంతాల్లోని కళాశాలలు మూతపడతాయన్నారు. ఈ విషయమై గ్రీన్‌ఛానల్ పెట్టి బకాయిలు చెల్లిస్తేనే విద్యార్థులకు న్యాయం చేకూరుతుందని సూచించారు. ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్నదాతకు అకాల కష్టం

జిల్లాలో 220 ఎకరాల్లో మొక్కజొన్న, 50 ఎకరాల్లో వరి పంటకు నష్టం.. వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా





బెజ్జంకి మండలంలో ఈదురుగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న పంట, కుకునూరుపల్లిలో దెబ్బతిన్న మొక్కజొన్న



గజ్వేల్ మండలం రిమ్మనగూడలో రాలిన మామిడికాయలు



సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్‌లో వడగండ్లు

సిద్దిపేట అర్బన్/గజ్వేల్ రూరల్/కుకునూరుపల్లి/రాయపోల్/దౌల్తాబాద్/బెజ్జంకి/మద్దూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శుక్రవారం కురిసిన అకాల వర్షం పలుచోట్ల అన్నదాతలకు నష్టాన్ని మిగిల్చింది. జిల్లాలోని బెజ్జంకి, మద్దూరు, దౌల్తాబాద్, గజ్వేల్‌రూరల్, కుకునూరుపల్లి, రాయపోల్, సిద్దిపేట అర్బన్ మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడగా పంటలు దెబ్బతిన్నాయి. జిల్లావ్యాప్తంగా 270 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అందులో 220 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. మరో 50 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నది. మద్దూరు మండలంలోని కమలాయపల్లిలో పాడిగేదె, మిరుదొడ్డిలో పొలం వద్ద కట్టేసిన ఎద్దు, బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్‌లో పాడిగేదె శుక్రవారం రాత్రి పిడుగుపాటుతో మృతిచెందాయి.

వడగళ్ల బీభత్సం

సిద్దిపేట రూరల్/మిరుదొడ్డి, మార్చి 22(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాల్లో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. నారాయణరావుపేట మండల కేంద్రంతో పాటు లక్ష్మీదేవిపల్లి, కోదండరావుపల్లి, బంజేరుపల్లి, ఇబ్రహింపూర్, సిద్దిపేట రూరల్ మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లి, రాఘవాపూర్, బచ్చాయిపల్లి, సీతారాంపల్లి, అంకంపేట, మాచాపూర్, చింతమడక గ్రామాల్లో వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. చిరు పొట్ట దశలో ఉన్న వరి పంటకు, కూరగాయాలు, మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. మిరుదొడ్డి మండల కేంద్రంతో పాటు కాసులాబాద్, మల్లుపల్లి, రుద్రారం, మోతె గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. పలుచోట్ల విద్యుతు సరఫరాకు అంతరాయం కలిగింది.

రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్

ఎన్నికల్లో లబ్ధి కోసమే మేడిగడ్డ అంశాన్ని వాడుకున్నారు
చందరన్న పాదయాత్ర భవిష్యత్తు తరానికి స్ఫూర్తి
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ప్రజ్ఞాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

గజ్వేల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరిని ఎండబెడుతూ... రైతుల ఉసురుపోసుకుంటుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ గోదావరి జలసాధన యాత్ర గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌కు చేరుకోగా, ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే మేడిగడ్డ అంశాన్ని రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ వాడుకుందని, మేడిగడ్డకు పడవల్లో వచ్చి ఫొటోలు తీసిన డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం ఎస్ఎల్‌బీసీకి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. దీని వెనుక బీజేపీ, కాంగ్రెస్‌ల కుట్ర ఉందన్నారు. లక్షలాది ఎకరాల్లో పంట ఎండుతున్నా సిగ్గులేకుండా చూస్తూ కాంగ్రెస్ నాయకులు కూర్చుంటున్నారని, వారికి రైతుల కష్టాలు పడడం లేదన్నారు. సమ్మక్క-సారక్క వద్ద కేసీఆర్ డ్యాం నిర్మించిన అనంతరం స్టోరేజీ వచ్చిందని, కేవలం రూ.6 కోట్లు ఖర్చుపెడితే మోటార్లు బాగవుతాయని, దాంతో లక్షల ఎకరాల్లో పంటలు పండుతాయన్నారు. అక్కడికి వెళ్లి మంత్రులు స్విచ్ ఆన్ చేస్తే మోటార్లు నడవట్లేదని చెబుతున్నారని, పనిచేస్తలేవని తెలియకుండా ఇరిగేషన్ మంత్రి ఎలా బటన్లు నొక్కడానికి వెళ్లాడని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ పాదయాత్ర చేస్తూ కేసీఆర్‌ను కలవడానికి రావడం సంతోషకరమని, ఈ ఘట్టం చరిత్రలో నిలిచిపోవడంతో పాటు గోదావరి జలాల అంశం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కేసీఆర్ సంకల్పం కాళేశ్వరం అని, ఆయన సారథ్యంతో కాళేశ్వరంతో గ్రామగ్రామాన నీటిని పారించుకున్నామని, పంటను ఎండబెడుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా కోరుకంటి చందర్ పాదయాత్రకు వంటేరు ప్రతాప్‌రెడ్డి సంఘీభావం తెలిపి, ఎర్రవల్లికి తీసుకువెళ్లారు. వారితో నాయకులు పంగ మల్లేశం, శ్రీనివాస్, మర్కంటి కనకయ్య తదితరులున్నారు.

మల్లన్న ఆలయంలో పూజలు

చేర్యాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లన్నను ఎమ్మెల్సీ కవిత శనివారం దర్శించుకున్నారు. బోనమెత్తి, పట్నం రచించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. కొమురవెల్లి మల్లన్న ఆలయాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడిందని, మాజీ సీఎం కేసీఆర్ చొరవ వహించి 136 ఎకరాల మాన్యం భూమిని మల్లన్న పేరిట పట్టాచేయించారన్నారు. ఎలాంటి వివాదాలు, కోర్టు చిక్కులు తలెత్తకుండా బీసీ బిల్లును అమలు పరిచాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.



పట్నం వేసి మొక్కు తీర్చుకుంటున్న ఎమ్మెల్సీ

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్ములను అభిమానించే వారికి, శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి
ADVERTISEMENTS
జన్మదిన వేడుకలు
విదేశీయాన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
వివాహ శుభాకాంక్షలు
స్వదేశాగమన శుభాకాంక్షలు
మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
ప్రతి ప్రకటనపై GST 5% వర్తిస్తుంది.
సంగారెడ్డి జిల్లా : 99516 09964
నారాయణఖేడ్ : 97030 18478
మెదక్ జిల్లా : 97030 18476
సిద్దిపేట జిల్లా : 99485 05054

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC యాదగిరి - సంతోష్‌నగర్ | సాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ |
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | |

వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | BR హైటెక్ 70 - మాదాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ | కృష్ణ సినిమాస్ - ఆలియాబాద్
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
ముక్తా సెన్సేషన్ - ఖైరతాబాద్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | రాఘవేంద్ర 70 - బీబీనగర్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | శెట్టి సినిమాస్ - చౌదరిగూడ
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ | ముకుంద్ 70 - మేడ్చల్
వైజయంతి 70 ఎ/సి - నాచారం | మరియు
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ | మీ అభిమాన థియేటర్లలో


PVR - INOX MULTIPLEX
TICKET RATE 112/- (Only For Students)
SUPER HIT నేడే చూడండి
ALL MULTIPLEX SINGLE SCREEN 150/- ONLY



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.05,10.25 | టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 7.40pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.05pm | సత్యం - అమీర్‌పేట్ 4.25,10.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.50pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,4.25
గలేరియా - పంజాగుట్ట 7.55pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,4.00 | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.40
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm | ఏషియన్ రాధిక - కాప్రా 4.45,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00am 10.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.50 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,2.55,8.20
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.00,7.50,10.50 | స్కైమాల్ - సన్నత్‌నగర్ 2.15,7.30
మంత్రామాల్ - అత్తాపూర్ 2.10,11.10 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.15
| అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,2.05

ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలతో
ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ | SVC శివశక్తి ఎ/సి - కాప్రా
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC యాదగిరి - సంతోష్‌నగర్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - బాలానగర్ |
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | |

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్
తారకరామ ఎ/సి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | సాయిరంగ 70 - మియాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | BR హైటెక్ - మాదాపూర్
తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | విజేత 70 ఎ/సి - బోరబండ
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | ముకుంద్ 70 - మేడ్చల్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00 | శ్రీకృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 12.30,9.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 3.30pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.40pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.20,7.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40,7.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,10.25
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.35,8.30 | సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.30,10.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 5.00,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
గలేరియా - పంజాగుట్ట 4.35,10.55 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35am
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.15,7.25 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.25
పివిఆర్ - ఎర్రమంజిల్ 8.00,10.40 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 2.00,8.15 | సినిమాస్ - బాలానగర్ 1.50,10.20
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.00,8.10 | సినిమాస్ - చందానగర్ 1.50,10.40
అట్రియమ్ - గచ్చిబౌలి 12.00,8.15 | సినీటౌన్ - మియాపూర్ 11.30,8.20
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 2.05,10.55 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.30,8.20
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 5.30,10.40 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00,7.40 | స్కైమాల్ - సన్నత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,10.50 | టివోలి - సికింద్రాబాద్
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,4.55 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15
మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,10.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ 5.10,11.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.30,10.35
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.30,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70 - కాప్రా 11.00,2.30,6.00,9.30 | SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.15,6.30,9.30 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.30,4.30,7.15,7.45,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.45,4.50,7.55,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.35,4.40,7.45,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.00,1.45,4.50,7.50,10.50 | సినిమాస్ - బాలానగర్ 10.40,1.45,4.50,7.55,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,10.40,1.45,4.50,7.05,7.55,10.10,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50 | సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.50,7.55,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.30,1.35,4.40,7.45,10.50 | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.15,4.20,7.25,10.30 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40 | సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.45,10.45
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40,1.45,4.50,7.55,11.00 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20 | టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి 12.00,1.00,4.05,6.25,7.10,9.30,10.15 | స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.10,1.15,4.20,7.25,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30 | టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.50,7.50,10.50
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.20 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.10,2.00,4.30,7.30,10.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20 | షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.05,4.10,7.15,7.45,10.20 | ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.25,7.20,10.25 | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 9.40am
ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,1.15,4.20,7.30,10.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.05,2.10,4.10,7.15,7.45,10.20,10.50 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
| | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10,2.05,5.00,7.55,10.50

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 | సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.00am,6.00pm | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.15,9.30 | BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70ఎంఎం - కాచిగూడ 11.15,2.30,6.30 | శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30 | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
తాక్బూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ముక్తా 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీ క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30 | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15 | శ్రీకృష్ణ 70 ఎ/సి - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30 | అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | రాఘవేంద్ర 70 - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



MYTHRI THEATRES విమల్ 70ఎంఎం - బాలానగర్
64 channel Dolby AtmosEnjoy 4k Laser Projection Centrally Air Conditioned
MYTHRI THEATRES మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI THEATRES సాయిపూజ 70ఎంఎం - సూరారం
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మంజీరామాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | టి.ఎస్.ఆర్ - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్ |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,6.00,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 8.00am | సాయిరాం - మల్కాజ్‌గిరి 8.00am

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.20,7.40,7.00,10.20 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.30,7.30,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.20,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.55,5.00,11.05 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.30,7.30,11.00 | సినిమాస్ - బాలానగర్ 10.30,4.40,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.15,1.45,7.30,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,7.40,11.10 | సినిమాస్ - చందానగర్ 10.30,4.40,10.50
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.05,11.10 | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 12.25,7.25,10.55 | సినీటౌన్ - మియాపూర్ 11.00am,11.00pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,4.50,10.55 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.50,11.10 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00am,11.00pm
గలేరియా - పంజాగుట్ట 10.15,4.50,7.15,10.45 | సుధా - శాలిబండ 11.00,5.10,11.00 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00am,11.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.30,7.35 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,7.50,11.20 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,3.30,10.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,1.15,7.20,10.50 | టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 12.00,3.30,7.00,10.30 | స్కైమాల్ - సనత్‌నగర్ 1.00,7.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.15,4.50,10.55 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,1.20,3.40,7.00,10.15 | టివోలి - సికింద్రాబాద్ 10.15am,7.30pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,7.20 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.10,1.25,7.30,10.35 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,5.00,11.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,4.15,10.30 | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 7.40,7.50,8.00,11.15,2.30,6.15,9.30
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.15,4.45,7.25 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.10,1.25,7.20,10.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,6.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.25,7.10,10.40 | ఏషియన్ రాధిక - కాప్రా 10.20am,7.25pm | షా షహెన్‌షా - చింతల్ 8.00,11.15,6.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,6.50,10.20 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.20,4.15,7.25 | మూవీమ్యాక్స్ - మౌలాలి
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.30,4.00,7.30,11.00 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.10,1.15,7.20 | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.25,7.30,10.35
| | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00am,1.30pm

భ్రమరాంబ - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,6.15
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 8.00am | నర్తకి 70 - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
తారకరామ 70 - కాచిగూడ 11.00,9.00 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 2.15,9.15
కుమార్ 70 - కాచిగూడ 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 11.00,6.00
తాక్బూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,9.00
ఆరాధన 70 - తార్నక 11.00,2.00,6.00,9.00 | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,6.00
అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,9.00 | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 2.30,9.00
భుజంగ 70 - జీడిమెట్ల 11.00,6.00 |

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00 | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | భుజంగ 70 - జీడిమెట్ల 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | జ్యోతి 70 - ఆర్.సి. పురం 2.15,9.15
| రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 2.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 2.15,9.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.15,6.15
తాక్బూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | విజేత 70 - బోరబండ 2.00,6.00
సుష్మ 70 - వనస్థలిపురం 2.15,9.15 | లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,6.00

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.10,1.00,8.30,10.30 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55,4.25,7.40,10.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.25,8.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.25,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.10,2.20,8.25,11.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30,7.35
| సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.25,10.20
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.25,8.05 | ఏషియన్ రాధిక - కాప్రా 1.20,7.25
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15,8.20 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.20,10.30
గలేరియా - పంజాగుట్ట 11.30,2.15,8.20 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30,10.35
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.00,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,11.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.40,4.45,10.55 | సినిమాస్ - బాలానగర్ 2.00,8.10
పివిఆర్ - ముసారాంబాగ్ 2.15,8.20 | సినిమాస్ - చందానగర్ 2.00,8.10
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.10,10.40 | సినీటౌన్ - మియాపూర్ 2.20,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 11.10,8.30 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.20,8.00
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.45,8.05 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.00,8.00 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,2.30,10.55
ఎం.పి మాల్ - కాచిగూడ 1.35,7.50 | స్కైమాల్ - సన్నత్‌నగర్ 4.30,10.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.25,8.00,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,1.45,7.20
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.30,4.40,10.20 | టివోలి - సికింద్రాబాద్ 2.30,7.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00,5.00,8.00 | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.20,8.15 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.20,8.15 | షా షహెన్‌షా - చింతల్ 2.15,9.15
మంత్రామాల్ - అత్తాపూర్ 2.20,8.15 | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ 12.00,8.25 | జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00,1.40,10.30
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,2.20,8.15 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,2.50,3.20
టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 3.50,6.25,9.00 |

పల్లె బిడ్డల పట్టుదల
పంతం పట్టి..
నెల రోజుల్లోనే రగ్బీ నేర్చి..
వసతులు లేకపోయినా
ఆత్మస్థైర్యంతో ముందడుగు
పాలాలే మైదానం.. మట్టిలోనే శిక్షణ
అకాడమీ టీంలను
మట్టికరిపించి జాతీయస్థాయికి
సత్తా చాటుతున్న చాప్టా.కె విద్యార్థులు

సై..



నారాయణఖేడ్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సరైన వసతులు.. క్రీడా మైదానం లేకపోయినా పట్టుదల.. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మారుమూల పల్లెటూరు విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తాచాటుతున్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. సాధారణంగా క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, చెస్, బాస్కెట్‌బాల్, తదితర క్రీడల గురించి అందరికి తెలిసినవే. విద్యార్థులకు కొత్త ఆట ఏదైనా నేర్పించాలని హెచ్‌ఎం, పీడీలు సంకల్పించి రగ్బీ నేర్పించారు. వారి ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదలతో తొలి ప్రయత్నంలోనే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు.



రగ్బీలో సత్తా చాటి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకుంటున్న చాప్టా.కె, ఈ తక్షిల విద్యార్థులు (ఫైల్)

రగ్బీ ఆట ఇలా..

రగ్బీ ఆట రెండు రకాలుగా ఆడతారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలు పాల్గొనే ఆటను 'టచ్ రగ్బీ' అంటారు. ఇందులో 7 నుంచి 14 మంది పాల్గొంటారు. 15-19 సంవత్సరాల లోపు వారు పాల్గొనే 'టాకిల్ రగ్బీ'లో 12 మంది ఉంటారు. టీం లీడర్ వద్ద బంతిని లాక్కొని పరుగెత్తి ఆధిపత్యం సాధించడం ద్వారా పాయింట్లు సాధిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి 10+5+10 నిమిషాల సమయం ఉంటుంది. సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా రగ్బీ పోటీలు నిర్వహిస్తున్నారు. వసతులు కల్పిస్తే మరింత మంది విద్యార్థులు ఈ క్రీడను నేర్చుకునే అవకాశం ఉంటుంది.

చాప్టా.కె ఉన్నత పాఠశాలలో 352 మంది విద్యార్థులున్నారు. పాఠశాలలో క్రీడామైదానం కూడా లేదు. దీంతో, ఫిజికల్ డైరెక్టర్ మారుతి, హెచ్‌ఎం చందుబట్ల నర్సింహులు పక్కనే పొలాలను చదును చేయించి క్రీడలు నేర్పుతున్నారు. ఆటల్లో వారి ప్రతిభను గుర్తించి కొత్తగా రగ్బీ నేర్పించాలని నిర్ణయించారు. ఈ క్రీడలో ప్రవేశమున్న నారాయణఖేడ్ పట్టణంలోని ఓ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీనాథ్ సహకారంతో వారికి శిక్షణ ఇచ్చారు. బాలబాలికలు 30 మంది వరకు రోజూ ఆటోలో నారాయణఖేడ్‌కు వచ్చి శిక్షణ పొందుతున్నారు. గత సంవత్సరం నారాయణఖేడ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటి రాషస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించిన విద్యార్థులు సుమిత్ర, విశాంత్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.



నారాయణఖేడ్ మండలం చాప్టా.కె ఉన్నత పాఠశాల విద్యార్థులు రగ్బీ ఆడుతున్న క్రీడాకారులు

విద్యార్థుల ఆసక్తితోనే



కొత్త క్రీడను నేర్చుకోవాలనే విద్యార్థుల ఆసక్తిని గమనించి రగ్బీలో శిక్షణ ఇప్పించడం ప్రారంభించాం. పాఠశాలలో వసతులు లేకపోవడంతో ప్రతి రోజూ నారాయణఖేడ్‌కు పంపించి శిక్షణ ఇప్పించాం. తొలి ప్రయత్నంలోనే మా విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

- చందుబట్ల నర్సింహులు, హెడ్మాస్టర్, చాప్టా.కె ఉన్నత పాఠశాల

కొత్త క్రీడలో ప్రోత్సాహం



గ్రామీణ ప్రాంతాల్లో వాలీబాల్, కోకో తదితర క్రీడలంటేనే తెలుసు. కొత్తగా ఏదైనా నేర్చుకుంటారా అని అడిగితే మా విద్యార్థులు ఉత్సాహంగా ముందుకువచ్చారు. అందుకే రగ్బీని పరిచయం చేశాం. బాల బాలికలకు వేర్వేరుగా టీములను చేసి రోజూ నారాయణఖేడ్ వరకు తీసుకువెళ్లి శిక్షణ ఇప్పించాం. ఏడాది గడవకుండానే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది.

- మారుతి, ఫిజికల్ డైరెక్టర్, చాప్టా.కె ఉన్నత పాఠశాల

టీచర్ల ప్రోత్సాహంతోనే



మా హెడ్మాస్టర్, పీడీ సర్ ప్రోత్సహించడంతోనే రగ్బీ నేర్చుకునేందుకు ముందుకువచ్చాం. తొలిసారి పోటీల్లోనే జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించాం. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యాం. జాతీయస్థాయిలోనూ రాణించి పాఠశాలకు మంచిపేరు తీసుకువస్తాం.

- సుమిత్ర, 9వ తరగతి, చాప్టా.కె ఉన్నత పాఠశాల

వసతులు ఉంటే మరింత రాణిస్తాం



రగ్బీ ఆట గురించి మా ప్రాంతంలో చాలామందికి తెలియదు. అయినా హెచ్‌ఎం, పీడీ సర్ ప్రత్యేక శ్రద్ధతో నారాయణఖేడ్‌లో శిక్షణ ఇప్పించారు. పాఠశాల ఆవరణలో మైదానం లేకపోవడంతో పొలాల్లోనే ప్రాక్టీస్ చేస్తున్నాం. వసతులు కల్పిస్తే మరింత మంది రాణిస్తారు.

- విశాంత్, 9వ తరగతి, చాప్టా.కె ఉన్నత పాఠశాల

వేడినీరు ఒంటిపై పడి చిన్నారి మృతి



హన్విక (ఫైల్)

మిరుదొడ్డి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వేడినీరు ఒంటిపై పడి రెండుసంవత్సరాల 11నెలల చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో శనివారం జరిగింది. మిరుదొడ్డి ఎస్సై పర్శరాములు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీశైలం రవళి దంపతుల కుతూరు హన్వికకు నెల 17న స్నానం చేయిస్తుండగా వేడి నీరు పడి తీవ్రగాయాలు అయ్యాయి. చిన్నారిని వెంటనే సిద్దిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ శనివారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చింతచెట్టుపై నుంచి పడి వ్యక్తి..



కనకయ్య (ఫైల్)

మిరుదొడ్డి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చింతచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం మండలంలోని అల్వాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మునేగల కనకయ్య(50) చింత చెట్టుపైకి ఎక్కి చింతపండును కోస్తుండగా, ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై పర్శరాములు తెలిపారు.

చెరువు వద్ద అస్తిపంజరం కలకలం

● చనిపోయి 5 నెలలు కావస్తుందని అంచనా

కంది, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి చిమ్నాపూర్ తండా ధర్మసాగర్ చెరువు ఒడ్డున అనుమానాస్పదంగా వ్యక్తి అస్థిపంజరం లభ్యం అయింది. శనివారం పశువులు కాసేందుకు అటుగా వెళ్లిన ఒకరు ఎముకల గూడు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంగారెడ్డి రూరల్ ఎస్సై రవీందర్ తన బృందంతో వెళ్లి పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి నల్ల రంగు టీ షర్ట్ ధరించి ఉండగా, దానిపై 07 అనే నెంబర్ ముద్రించి ఉన్నట్లు గుర్తించామన్నారు. మృతదేహం ఎముకలను బట్టి చూస్తే అతడు చనిపోయి సుమారు మూడు నుంచి ఐదు నెలల కాలం కావస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా మిగతా వివరాలను సేకరిస్తున్నట్లు వివరించారు. ఈ వ్యక్తి మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే తన ఫోన్ నంబరు 8712656746 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

విద్యుత్ షాక్‌తో రైతు దుర్మరణం



దశరథ (ఫైల్)

వెల్దుర్తి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తాగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డి దశరథ (54) శనివారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కొడుకు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య



భువనేశ్వరి(ఫైల్)

పాపన్నపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల పరిధి కొత్తపల్లిలో వెలుగు చూసింది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఊట్ల దత్తాత్రేయ, భువనేశ్వరి (30) దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. భువనేశ్వరి కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. ఇదే విషయమై తరచూ ఇంట్లో చెప్పేంది. జీవితంపై విరక్తి చెందిన ఆమె శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్డుకు ఉన్న ఇనుప పైపుకు చీరతో ఉరి వేసుకుంది. కొంత సమయం తర్వాత ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): స్నానం చేసేందుకు చెరువులో దిగి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశువుల కాపరి. ఈ నెల 20న పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు. స్నానం చేసేందుకు పాత చెరువులోకి దిగి ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు. సాయంత్రానికి పశువులు ఇంటికి రాగా, ఏసు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికారు. శనివారం చెరువు ఒడ్డున చెప్పులు, దుస్తులు కనిపించగా, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గాలించగా, మృతదేహం లక్ష్యమైంది. బంధువు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కూలి..

కౌడిపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో కూలి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహ్మద్‌నగర్ గేట్ సమీపంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కన్నారం గ్రామానికి చెందిన పానుగంటి సాయిలు (40) గుమ్మడిదలకు కూలి పనులకు వెళ్తుంటాడు. శనివారం ద్విచక్రవాహనంపై పనికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహ్మద్‌నగర్ గేట్ సమీపంలో మెదక్ వైపు నుంచి వేగంగా వచ్చిన కారు బలంగా ఢీ కొంది. దీంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందాడు.




హోరాహోరీ

కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

టేక్మాల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దుర్గమ్మ, పోచమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. ఇందులో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఐదు రోజులుగా ఇక్కడ వివిధ రకాల కుస్తీ పోటీలు నిర్వహిస్తుండగా, జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలి వచ్చారు. కర్ణాటక బీర్దండికి చెందిన హన్మంతు విజేతగా నిలవగా, అతనికి ఐదు తులాల వెండి కడియాన్ని అందజేవారు. పోటీలన తిలకించేందుకు భారీగా జనం వచ్చారు. ఎస్సై రాజేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జాతరలో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇవో రాకేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాతీయ వెబినార్



సిద్దిపేట కల్చరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) వరల్డ్ వాటర్ డే, వరల్డ్ ఫారెస్ట్‌డే సందర్భంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ సుస్థిరత, ఆహార భద్రత అనే అంశంపై జాతీయస్థాయి వెబినార్ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 300 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ వెబినార్ కన్వీనర్‌గా డాక్టర్ కొమ్మిడి రాణి వ్యవహరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సునీత అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తలుగా ఎన్‌ఆర్‌ఎస్‌పీ, ఇస్రోకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ సి. సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. మరో వక్త డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ నుంచి ఆర్జెడీ డాక్టర్ రాజేంద్రసింగ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. అయోధ్యరెడ్డి, కళాశాల సీఈవో డాక్టర్ గోపాల సుదర్శనం, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, కన్వీనర్‌గా పనిచేసిన డాక్టర్ ఏ శైలజ, కో కన్వీనర్లు డాక్టర్ మిరాజ్ ఫాతిమా,ఆర్ స్రవంతి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా డాక్టర్ ఎం. శ్రీనివాస్ డాక్టర్ డి.శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ టి. జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

రైతన్నను ముంచిన నకిలీ విత్తనాలు

దౌల్తాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నకిలీ, నాసిరకం విత్తనాలతో నష్టపోయామంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న పాలు పోయక.. సైజు చిన్నగా రావడంతో వ్యవసాయ అధికారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. బాధిత రైతుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణం నుంచి శేరిపల్లికి చెందిన హరిబాబు, కోనాపూర్‌కు చెందిన పంచమి అశోక్‌లు ఓ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశారు. పంట పాలు పోయాల్సిన సమయం వచ్చినా.. కంకులు రాకుండా ఒక్కో కంకికి నాలుగు పిలకలు వచ్చి చేను ఎండిపోయింది. పొరుగున ఉన్న రైతుల పంటలు బాగుండగా, తమ పంట ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి పెట్టి, కష్టపడి సాగు చేస్తే విత్తన దుకాణ యజమాని నిర్వాకం వల్ల నాణ్యత లేని విత్తనాలు అంటగట్టాడని రోరారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా, వారు వచ్చి పంటను పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ఫర్టిలైజర్, విత్తన దుకాణాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

'సమగ్ర మత్స్య అభివృద్ధి'కి అనుకూలం

సిద్దిపేట కలెక్టరేట్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర మత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా ఉందని రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు తుపాకుల బాలరంగంతో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాను ఆనుకొని 60 కిలోమీటర్ల పరిధిలో 12 రిజర్వాయర్లు, 133 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యాన్ని ఉందని అన్నారు. దేశ వార్షిక బడ్జెట్లో మత్స్యరంగ అభివృద్ధికి ఐదు సమగ్ర మత్స్య అభివృద్ధికి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిందని, అన్ని రకాల సౌకర్యాలు ఉన్న సిద్దిపేట ఈ సమగ్ర మత్స్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థానిక పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. సిద్దిపేటలో సమగ్రమత్స్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుతో సుమారు పదివేల మందికి ఉపాధి కలుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కీలకంగా మారుతుందన్నారు.



మాట్లాడున్న పిట్టల రవీందర్

ఫామ్‌హౌజ్‌లో ఉండేవాళ్లు గజ్వేల్‌కు అవసరమా?

ములుగు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు గాలికి వదిలి, ఫామ్‌హౌజ్‌లో పడుకునే కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి విమర్శించారు. పోరుబాట పాదయాత్ర శనివారం మండలంలోని వంటిమామిడికి చేరింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆర్‌ఆర్ రమేష్‌రెడ్డి, సయ్యద్ సలీం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్తా నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిగా, మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అలాంటి వ్యక్తి నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా ఫాంహౌస్‌లో పడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఆయన వెంటనే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఏకాంబరెడ్డి, కొన్యాల బాల్‌రెడ్డి, ఐలేష్‌యాదవ్, రాములు, కుతాడి శ్రీనివాస్, మహేష్, ముత్యంరెడ్డి, ఆదాస్ మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నర్సారెడ్డికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

అడవిపంది దాడిలో మహిళ మృతి

జహీరాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అడవి పంది దాడిలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దనసిరి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం జరి గింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన షాహీన్ సుల్తానా(43) భర్త బాబుతో కలిసి పొలం పనులు చేసుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అడ వి పంది దాడి చేసింది. ఆ సమయంలో భర్త ఎడ్ల బండి తీసుకురావడానికి వెళ్లా డు. వెనుక నుంచి వచ్చిన అడవి పంది ఆమెపై దాడి చేయగా, వెంటనే జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందింది. గ్రామంలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామాన్ని అడవి పందుల బారి నుంచి రక్షించాలని గ్రామస్థులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

CHANGE OF NAME

★ I, RAJANI. P, D/O. BALARAM REDDY R/O. H.NO: 4-51, GOLLAKUNTA, MDL : AKKANNA PET, DIST SIDDIPET CHANGED MY NAME AS **SUNKARI RAJANI** W/O. SUNKARI LAXMA REDDY.

AJK-232577

అప్పుచేసి.. బోర్లు వేసిన రైతు
నీరు పడకపోవడంతో ఆత్మహత్య



పాల్త జీవుల(ఫైల్)

కౌడిపల్లి, మార్చి (ఆంధ్రజ్యోతి) 22: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కౌడిపల్లి మండల పరిధిలోని కుషాన్‌గడ్డతండాలో జరిగింది. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం కుషాన్‌గడ్డ తండాకు చెందిన పాల్త జీవుల(50) తన మూడు ఎకరాల్లో వరి వేశాడు. నీరు లేక ఎండిపోతుండడంతో నెల రోజుల క్రితం అప్పు చేసి మూడు బోర్లు వేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మొత్తం రూ.5లక్షల వరకు అప్పులు ఉండడంతో తీర్చే మార్గంలేక మనోవేదనకు గురవుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటికెళ్లిన జీవుల తిరిగిరాలేదు. శనివారం వెతుకుతుండగా రాజిపేట శివారులోని అటవీ ప్రాంతంలో ఉరేసుకుని కనిపించాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమొదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో 108 పైలెట్ కన్నుమూత

కౌడిపల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గుండెపోటుతో 108 పైలెట్ మృతి చెందాడు. కౌడిపల్లి మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ (40) 108 పైలెట్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఇంటి వద్ద ఉండగానే గుండెపోటు వచ్చి అక్కడికక్కడే కిందపడి మృతి చెందాడు.

భూ తగాదాలతో కిడ్నాప్, హత్యాయత్నం

సినీ నిర్మాత అనుచరుల ఘాతుకం
పోలీసుల అదుపులో నిందితులు



గాయపడిన క్రాంతి

పుల్‌కల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): భూ తగాదాలతో యువకుడిని కిడ్నాప్, హత్యాయత్నం చేసిన సంఘటన పుల్కల్ మండలం గొంగ్లూరు గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. జోగిపేట ఏఎంసీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్యకు గొంగ్లూరు గ్రామ శివారు సర్వే నంబర్ 794లో ఆరు ఎకరాల భూమి ఉంది. అందులో నుంచి ఎకరంన్నర భూమిని విక్రయించాడు. శనివారం ఆయన తన సోదరుడు బాలయ్య, కుమారుడు క్రాంతిలతో కలిసి భూమి వద్దకు వెళ్లారు. ఆ పొలం పక్కన సినీనిర్మాత మేడికొండ వెంకటమురళీకృష్ణ వ్యవసాయ భూమి ఉంది. దీంతో పల్లె సంజీవయ్య విక్రయించిన భూమిని తనకే అమ్మాలని, లేకుంటే కబ్జా చేస్తానని, ఎవరు అడ్డువస్తారో చూసుకుంటానంటూ సినీ నిర్మాత కొంత కాలంగా బెదిరిస్తున్నారు. ఈ క్రమంలో పల్లె సంజీవయ్య తదితరులు రాగా, అక్కడే కాపు కాస్తున్న సినీ నిర్మాత అనుచరులు వారి కళ్లల్లో కారం చల్లి, దాడి చేసి గాయపర్చారు. క్రాంతి కాళ్లు, చేతులను కట్టేసి కళ్లకు గంతలు కట్టి ఆటోలో సింగూరు ప్రాజెక్టుకు వైపు తీసుకువెళ్లారు. దీంతో పల్లె సంజీవయ్య జోగిపేట సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్‌లకు సమాచారం అందించారు. వెంటనే వారు మురళీకృష్ణకు ఫోన్ చేసి క్రాంతిని తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు రావాలని హెచ్చరించారు. కిడ్నాప్ చేసిన వారు క్రాంతిని అదే ఆటోలో గొంగ్లూరు గ్రామానికి వెళ్లారు. అప్పటికే పెద్ద సంఖ్యలో గుమిగూడిన గ్రామస్థులు ఆటోను అడ్డుకుని ఆటోను, దుండగులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నెరవేరనున్న కల

● 'చేర్యాల'లోకి అర్జునపట్ల, కమలాయపల్లి

చేర్యాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): గతంలో మద్దూరు మండలంలో కొనసాగిన అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామ ప్రజల చిరకాలవాంఛ నెరవేరబోతున్నది. పరిపాలన సౌలభ్యం పేరిట సుమారు నాలుగున్నరేళ్ల క్రితం రెండు గ్రామాలను చేర్యాల మండల రెవెన్యూ పరిధిలో విలీనం చేశారు. కానీ, పోలీస్.. పంచాయత్‌రాజ్ విభాగాలు మద్దూరు మండల పరిధిలో కొనసాగుతుండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మంత్రి సీతక్క ఆయా గ్రామాల్లో పర్యటించిన క్రమంలో జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు చేర్యాల మండల పంచాయత్‌విభాగంలో విలీనం చేయాలని విన్నవించారు. అంతకు ముందునుంచే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులతోపాటు చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి పావులు కదుపుతున్నారు. గత జనవరి 30న సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయడంతోపాటు పంచాయత్‌రాజ్‌శాఖ విభాగాధిపతితో సంప్రదించారు. మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించగా, గతంలో ఆమె ఇచ్చిన హామీ మేరకు సానుకూలంగా స్పందించారు. అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలను చేర్యాల పంచాయత్‌రాజ్‌శాఖలో విలీనంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి గ్రామాల విలీనానికి సంబంధించి నేడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనున్నారు. బిల్లు ఆమోదం పొందనుండటంతో ఆయా గ్రామాల ఆశలు నెరవేరబోతున్నాయని ఎమ్మెల్యే పల్లా తెలిపారు.

హరీశ్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు: బీఆర్ఎస్

నంగునూరు ,మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే ధ్యేయంగా కష్టపడి తెలంగాణ సాధించిన హరీశ్‌రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్వీ మండల నాయకులు గోవిందారం రవి, బుక్య భిక్షపతినాయక్‌లు అన్నారు. శనివారం ముంద్రాయి గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు ఉపసర్పంచ్ లింగం, శ్రీకాంత్ యాదవ్, బోదాస్ శ్రీకాంత్, డి రాజు, బన్నీ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలుచుకోవాలి

హుస్నాబాద్ టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెల్చుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకన్న కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో అన్ని సీట్లలో బీఎస్పీ పోటీ చేస్తుందన్నారు. బీఎస్పీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

ఒకే కండువా... ఒకే నినాదం ఎస్సీ వర్గీకరణను సాధించింది

గజ్వేల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఒకే కండువా... ఒకే నినాదం ఎస్సీ వర్గీకరణను సాధించిందని ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు మైస రాములు అన్నారు. గజ్వేల్ పట్టణంలో మోచీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు భైరి రవి ఆధ్వర్యంలో మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు మైస రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. 30 ఏళ్ల పాటు అలుపెరుగని పోరాటంలో మంద కృష్ణ జాతి కోసం నిర్విరామ పోరాటం చేశారని కొనియాడారు. ఆయనవెంట నాయకులు భైరి సురేందర్, ఓటారికారి వేణుగోపాల్, కోశాధికారి శ్రీనివాస్, గడ్డమీద ఆనంద్, యాదగిరి, బాల్‌నర్సయ్య, రమేశ్ తదితరులున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ మహమ్మద్ గులాం దస్తగి తండ్రి : కంకోట్కర్, ఇద్రాస్‌పూర్, మం సిద్దిపేట, జిల్లా: సిద్దిపేట

ప్రాపర్టీ: మహమ్మద్ గులాం దస్తగీ తండ్రి: కంకోట్కర్, రెవెన్యూ గ్రామం సిద్దిపేట, జిల్లా : సిద్దిపేట, నసీర్‌నగర్, సర్వే నెం. 2202, 95.98 స్క్వేర్ యార్డ్స్, ప్లాట్ నెం. 42/1 దీనికి గల హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 41, దక్షిణం: ప్లాట్ నెం. 42 (పార్టు), ఉత్తరం : ప్లాట్ నెం. 42 (పార్టు), పశ్చిమం : రోడ్డు 21 ఫీట్లు

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి సిద్దిపేట వారి వద్దతనఖా పెట్టుటకు వచ్చినారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు సం/- ఆర్. జగదీశ్వర్ రావు, అడ్వకేట్ ఇ.నెం. 6-2-67, సుభాష్‌నగర్, నిజామాబాద్, సెల్ : 98480 94409

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ Shaik Abdul Akheel S/o. Shaik Ahmed, Sajidpura, Siddipet, Dist : Siddipet గారు

Property :- Shaik Abdul Akheel S/o. Shaik Ahmed, Vill: Siddipet, Mdl : Siddipet Urban, Dist : Siddipet. Sy.No. 1234, 175 Sy.yards లో కల ఈ హద్దులు తూర్పు : మహ్మద్ బాబా మరియు ఎం.డి. జహంగీర్ ఇల్లు, పడమర : రోడ్, ఉత్తరం : ఫైజర్ బేగం గారి ఇల్లు, దక్షిణం : మహ్మద్ ఖాన్ గారి ఇల్లు

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి సిద్దిపేట వారి వద్దతనఖా పెట్టుటకు వచ్చినారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ చేయగలరు.

ఇట్లు సం/- ఆర్. జగదీశ్వర్ రావు, అడ్వకేట్ ఇ.నెం. 6-2-67, సుభాష్‌నగర్, నిజామాబాద్, సెల్ : 98480 94409

నీడ కరువైనా.. గూడుకు లోటు లేదు



నీడనిచ్చిన చెట్టు మోడువారింది. దాన్ని ఆశ్రయించిన పక్షుల గూళ్లు చెదిరిపోయాయి. అయితేనేం.. నీడ కరువైన పక్షులకు గూడు కల్పించేందుకు ప్రకృతి ప్రేమికులు చేసిన చిరుయత్నానికి మోడువారిన ఈ చెట్టే సాక్షిభూతంగా నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేటలోని ఖాదీమామ్ సమీపంలో ఓ చెట్టు ఎండిపోవడంతో ఆ చెట్టుపై గూడు ఏర్పాటు చేసుకుని నివాసమున్న పిచ్చుకలు, ఇతర పక్షులు తలో దిక్కుకు పోయాయి. స్థానికులు ఆ చెట్టుపై రంగురంగుల కుండలను గూళ్లుగా ఏర్పాటు చేసి మళ్లీ ఆ పిచ్చుకలు అదే చెట్టుపై ఆవాసం ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షిస్తూ చేసిన చిరుయత్నం వారి ప్రకృతి ప్రేమను ప్రతిబింబిస్తోంది. జీవ వైవిధ్యంపై పట్ల వారి చైతన్యాన్ని చాటిచెప్పింది.

- సిద్దిపేట ఫొటోగ్రాఫర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి)



నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డాక్టర్ బి అనురాధ

సిద్దిపేట క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అధికారులు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సూచించారు. శనివారం ఆమె సిద్దిపేట రూరల్ సర్కిల్, దుబ్బాక సర్కిల్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కేసుల నమోదు, నిందితుల అరెస్టు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వక ప్రవర్తన తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. పదో తరగతి పరీక్షల సందర్భంగా పటిష్ఠమైన బందోబస్తు చేపట్టాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. అలాగే లాంగ్ పెండింగ్ కేసులు డిస్పోజల్, రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ కాలనీలో కబడ్డీ జిల్లా చాంపియన్స్ ట్రోఫీ

గజ్వేల్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని మల్లన్నసాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో జిల్లా స్థాయి కబడ్డీ చాంపియన్స్ ట్రోఫీని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కుంట నేళ్ల శివకుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్, కబడ్డీ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసాని వీరేష్, మద్ది మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మల్లన్నసాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలోని ఎర్రవల్లిలో జిల్లాస్థాయి ఛాంపియన్స్ ట్రోఫీని ఏప్రిల్ 11, 12, 13తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిద్దిపేటలో ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

సిద్దిపేట టౌన్, మార్చి22(ఆంధ్రజ్యోతి): సిద్దిపేటకు చెందిన ఓ మహిళ (41ఏళ్లు) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పి సమస్యతో బాధపడుతూ పట్టణంలోని మెడికేర్ రీచ్ ఆసుపత్రి రాగా ఆ మహిళకు 3 రకాల శస్త్ర చికిత్సలు చేసి వైద్యులు ప్రాణాలు నిలబెట్టారు. శనివారం సిద్దిపేట పట్టణంలో వైద్యులు త్రివిక్రమ్ బృందం వారు మాట్లాడుతూ 138 కిలోల ఊబకాయంతో ఉన్న మహిళ పలు సమస్యలతో ఆసుపత్రిలో చేరిందన్నారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించి హెర్నియా, పిత్తాశయంలో రాళ్లు, గర్భసంచి సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. మూడు రకాల శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి విజయవంతంగా పూర్తిచేశామన్నారు.

మహిళలకు రాయితీపై వ్యవసాయ పరికరాలు



బాబునాయక్, గజ్వేల్ వ్యవసాయశాఖ ఏడీ

గజ్వేల్/కోహెడ/మద్దూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మహిళారైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు గజ్వేల్ వ్యవసాయశాఖ ఏడీ బాబునాయక్ తెలిపారు. గజ్వేల్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గానూ ఎస్ఎంఏఎం పథకం ద్వారా మహిళలకు 50శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందజేస్తుందని తెలిపారు. మండలం యూనిట్‌గా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 25లోపు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు పత్రం, భూమి పట్టాదారు పాస్‌బుక్కు, ఆధార్ కార్డు, ట్రాక్టర్ల ఆర్‌సీ, డీడీ(సప్లయ్ కంపెనీ పేరిట) అందజేయాలని ఏడీ కోరారు. కోహెడ మండలంలోని మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి సతీష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అర్హులైన రైతులు దరఖాస్తు పత్రాన్ని స్థానిక రైతు వేదిక కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఎస్ఎంఏఎం పథకం ద్వారా 50 శాతం రాయితీపై మహిళా వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు మద్దూరు మండల వ్యవసాయాధికారి రామకృష్ణ తెలిపారు. అవసరమైన రైతులు పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ పేపర్లు అందించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నియోజక వర్గానికి 7 అంబులెన్సులు

సిద్దిపేట అర్బన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మెదక్ ఎంపీ రఘునందన్ రావు తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలో రూ.3.50 కోట్ల వ్యయంతో 7 అంబులెన్సులను అందించడం అభినందించదగ్గ విషయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. శనివారం అర్బన్ మండల బీజేపీ నాయకులతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రజల కోసం ఏడు అంబులెన్సు అందించిన ఎంపీ రఘునందన్ రావు సేవలు మరువలేనివన్నారు. సమావేశంలో అర్బన్ మండల అధ్యక్షులు వరప్రసాద్, శేఖర్ గౌడ్, సురేష్‌గౌడ్, కార్తీక్, అనిల్, సత్యనారాయణ, నాని తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడం సరికాదు

● సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సిద్దిపేట అర్బన్/దుబ్బాక, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నాకు వెళ్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం సిద్దిపేటలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వమే అనుమతి ఇచ్చి జిల్లాలో ధర్నాకు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిలపురం అంజయ్యమల్లేశం, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మండల భాస్కర్,భూపతిరెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దుబ్బాక బస్టాండ్ వద్ద సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు ప్రభుత్వదిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్, ఎల్లం, సాదిత్, లక్ష్మీ నర్సయ్య, మహేష్, కృష్ణహరి మల్లేశం ఉన్నారు.

సౌదీ నుంచి స్వగ్రామానికి మృతదేహం



అశోక్ మృతదేహం

కోహెడ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సౌదీ అరేబియాలో గుండెపోటుతో మృతి చెందిన కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన జాలిగాం అశోక్ (54) మృతదేహం శనివారం స్వగ్రామం చేరింది. గత నెల 9న అశోక్ గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఉపాధి కోసం భార్యపిల్లలకు దూరంగా 25 సంవత్సరా నుంచి అక్కడ పని చేస్తూ మధ్యలో వస్తు పోతుండేవాడు. మృతదేహాన్ని సౌదీ నుంచి స్వగ్రామానికి రప్పించాలని కుటుంబసభ్యులు కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్‌కి విన్నవించారు. కేంద్ర మంత్రి అక్కడి ఎంబసీతో మాట్లాడి సహకరించారు. శనివారం అశోక్ మృతదేహం స్వగ్రహం చేరింది. తాము పెద్ద దిక్కును కోల్పోయామని బోరున విలపించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున మృతుడి ఇంటికి తరలివచ్చి పరామర్శించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో శనివారం చేర్యాల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగరి వెంకట్‌మావో మాట్లాడుతూ కూలీలకు బకాయివేతనాలు చెల్లించాలని చేయాలని కోరారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘంనాయకులు గొరై శ్రీనివాస్, బోయిని మల్లేశం, సిద్దులు, సురేశ్, సత్తయ్య పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం వద్ద నాయకుల ధర్నా

కొమ్మూరి సత్తెమ్మకు ప్రముఖుల ఘన నివాళి

మద్దూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో ఇటీవల జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్తెమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. స్వగ్రామమైన నర్సాయపల్లిలో శనివారం నిర్వహించిన దశనదినకర్మ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సీహెచ్ రాజారెడ్డి, పలువురు మండల నాయకులు హాజరై సత్తెమ్మ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.

ఆదాయాన్ని తగ్గిస్తే ఆందోళన తప్పదు

హుస్నాబాద్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి హుస్నాబాద్ అంగడి ఆదాయాన్ని తగ్గించేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో అంగడి ఆదాయాన్ని తగ్గించవద్దని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు.గతం కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చూడాలని లేనట్లయితే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగదేవ్‌పూర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన రాచమల్ల రేణుక, బరిగే యాదగిరిలకు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు శనివారం కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి లబ్ధిదారులైన రేణుకకు రూ. 19,500, బరిగే యాదగిరికి రూ. 15,500లను అందజేశారు.

నీటిని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ

● జిల్లాలో వరల్డ్ వాటర్ డే

● విద్యార్థులకు, రైతులకు అవగాహన





మల్లన్నసాగర్‌ను సందర్శించిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, కోహెడ మండలం తంగళ్లపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సిద్దిపేట కల్చరల్/తొగుట/కోహెడ/మద్దూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నీటిని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ సాధ్యమని మల్లన్న సాగర్ డీఈఈ చెన్ను శ్రీనివాస రావు పేర్కొన్నారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా పలు కళాశాలల విద్యార్థులకు నీటి వినియోగం, నదీ జలాలు తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పన్యాల అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 40మంది పీజీ విద్యార్థులు, అదేవిధంగా చేర్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపక బృందం శనివారం మల్లన్న సాగర్ రిజర్వాయర్, పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి మల్లన్న సాగర్ డీఈఈ చెన్ను శ్రీనివాసరావు దేశంలో సాగునీటి సమస్యకు సంబంధించిన కీలకమైన అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర నదీ జలాల వినియోగం మేజర్, మీడియం మైనర్ నీటి ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం సాగు నీటి అవసరాల కోసం వినియోగిస్తున్న విధానంపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హేమలత, కె.విశ్వనాథం, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పుణ్యమ్మ, డాక్టర్ టి జగదీశ్వర చారి, వెంకటేష్, చక్రవర్తి, షాకీర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మహేష్, డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామంలో భూగర్భ జల శాఖ, ఆదరణ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

భూగర్భ జలశాఖ జిల్లా ఏడీ నాగరాజు మాట్లాడుతూ.. నీటి నిల్వలను పెంచుకునే విధంగా వాటర్ పాండ్లను పొలాల వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు భూగర్భ జలాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో బాలవికాస సేవా సంస్థ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నీటి యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ చావడిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ప్రపంచ జలదినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీటి ప్రాముఖ్యతపై గ్రామస్థులకు వివరించారు. ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

వంటిమామిడి మార్కెట్ సిబ్బందిపై దాడి

ములుగు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): వంటిమామిడి మార్కెట్ వద్ద సిబ్బందిపై శనివారం ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకున్నది. ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం వంటిమామిడి మార్కెట్‌లోకి చిన్నతిమ్మాపూర్ గ్రామానికి చెందిన కిషోర్ అతని తమ్ముడు ఇద్దరు కలిసి కూరగాయలు తీసుకొచ్చారు. వారిని ఇన్‌గేట్ ద్వారా లోపలికి రావాలని సెక్యూరిటీగార్డ్ చెప్పడంతో అలా వెళ్లడం కుదరదంటూ వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో వారు సెక్యూరిటీ గార్డ్ అక్తర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనుపై దాడికి పాల్పడగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఒకరి తలకు బలంగా గాయం కావడంతో ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. దాడికి పాల్పడినవారిపై కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మిరుదొడ్డిలో రేషన్ బియ్యం పట్టివేత

మిరుదొడ్డి, మార్చి22 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన శనివారం మండలంలోని ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారంలో తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో తిమ్మాపూర్ నుంచి రామాయంపేట వైపు అతివేగంగా వెళ్తున్న ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆటోలో 9క్వింటాళ్ల 60కిలోల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఎలాంటి రసీదులు లేకపోవడంతో ఆటోను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ వివరించారు.

గంజాయి నిందితులు అరెస్ట్

సిద్దిపేట క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేటలోని రంగాధంపల్లి నుంచి పొన్నాల వెళ్లే మార్గంలో శనివారం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జె. మర్ఫీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టి గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ సందర్భంగా పట్టుబడిన కడారి ప్రశాంత్, పుట్ల వికాస్ అనే ఇద్దరు వ్యక్తుల నుంచి 786 గ్రాముల గంజాయితో పాటు 2మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరచుకుని సీజ్ చేశారు. నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో సిద్దిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, డీటీఎఫ్ సీఐ శ్రీధర్, ఎస్ఐలు విజయ్, కిరణ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు



పోస్టర్ విడుదల చేస్తున్న సిద్దిపేట రూరల్, దుబ్బాక సర్కిల్ సీఐలు

సిద్దిపేట క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను హెచ్చరించారు. తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, వయోధికుల పోషణ, సంక్షేమ చట్టం 2007 వయోవృద్ధుల రక్షణకు ఉన్న చట్టాలకు సంబంధించిన ఫ్లెక్సీలను కమిషనర్ కార్యాలయంలో ఆయన దుబ్బాక శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.రమేష్, టాస్క్ జిల్లా అధ్యక్షుడు, రాయపోల్ నర్సయ్య టాస్క్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఎస్ భూమయ్య టాస్క్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ టీచర్లు పాల్గొన్నారు.

అక్రమాలు బయటపెడితే విమర్శలా?



గజ్వేల్‌లో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి, సర్దార్‌ఖాన్

గజ్వేల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వంలోని అక్రమాలను బయటపెడితే విమర్శలా అంటూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి రూ. కోట్ల ప్రజాసొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి స్వగృహంలో శనివారం ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌తో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సారెడ్డి చేపట్టిన పోరుబాటతో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన అక్రమాలు బయటపడుతుంటే తట్టుకోలేక నర్సారెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నర్సారెడ్డి చేతిలో చిత్తుగా ఓడినా ప్రతాప్‌రెడ్డికి బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆర్డీసీ చైర్మన్ పదవిని తృణప్రాయంగా వదిలిన వ్యక్తి నర్సారెడ్డి అన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులు త్వరలోనే కేసీఆర్‌ను తరిమేయడం ఖాయమన్నారు. కేసీఆర్ ఫాంహౌజ్ వీడాలనే నర్సారెడ్డి పోరుబాట చేపట్టారని తెలిపారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వహీద్, గుంటుకు శ్రీనివాస్, అమరేందర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల అరెస్టులు సరికాదు

సిద్దిపేట రూరల్/దుబ్బాక, మార్చి 22(ఆంధ్రజ్యోతి): శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని బీఆర్ఎస్వీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, బీఆర్ఎస్‌వీ దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆసరాజశేఖర్ వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. శనివారం అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పిట్ల రాకేష్‌లను సిద్దిపేట రూరల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అదేవిధంగా దుబ్బాకలో బీఆర్ఎస్‌వీ నాయకులు అనిల్, లక్ష్మన్, స్వామి, పండు, చందురెడ్డి, బాల్‌రెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడుస్తున్నా నేటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు.

సీఐ చొరవతో భూసమస్య పరిష్కారం

నంగునూరు, మార్చి 22(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బావి వద్దకు వెళ్లే దారి మూసివేయడంతో ఎదురైన సమస్యను సీఐ చొరవ తీసుకుని కౌన్సెలింగ్ ద్వారా ఇరువర్గాలను ఒప్పించడంతో భూసమస్య ఒక్కరోజులోనే పరిష్కారమైంది. వివరాల్లోకి వెళ్తే.. నంగునూరు గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ విశ్రాంత ఉపాధ్యాయుడు దాసరి రామలింగం ఏడాది క్రితం గ్రామ శివారులో కారంపూరి వైకుంఠం వద్ద ఒక్క ఎకరం స్థలంతో పాటు నడవడానికి బాటను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేశాడు. రెండు నెలల క్రితం దాసరి రామలింగంకు ఇచ్చిన బాటను గ్రామానికి వైకుంఠం అల్లుడు పెద్ద సముద్రాలకు చెందిన వేముల రమేష్ ఎక్స్‌కవేటర్ గుంతలు తీసి బాటలోనుంచి నడవకుండా చేశాడు. దీంతో దాసరి రామలింగం సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనును ఆశ్రయించి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన సీఐ శ్రీను అదేరోజు ఘటనా స్థలానికి వెళ్లి బాటలో గుంతలు తీసిన స్థలాన్ని పరిశీలించి వైకుంఠం, అతని అల్లుడు వేముల రమేష్ ను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి బాటలో ఉన్న గుంతలను పూడ్చివేయించారు. ఇద్దరు రాజీ పడడంతో సమస్య పరిష్కారమైంది. తన సమస్యను త్వరగా పరిష్కరించిన సీఐ శ్రీనును సీనియర్ సిటిజన్ రామలింగ శనివారం స్టేషన్‌కు వచ్చి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ అతడిని శాలువాతో సత్కరించారు.

అపరిచితులను నమ్మి మోసపోవద్దు



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీం

ములుగు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అపరిచిత వ్యక్తుల మాటలను విద్యార్థినులు నమ్మి మోసపోవద్దని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ములుగు సాంఘిక గురుకుల పాఠశాలలో షీటీం ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి యాంటి హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పలత, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు, ఏఎస్ఐ మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.